ప్రభాత గమనం
తెలుగు దినపత్రికలో పనిచేయడానికి
ఆసక్తి కలవారికి ఆహ్వానము.
వివరాలకు సంప్రదించండి : 7780470374
మహబూబాబాద్ జిల్లాలో ఖాళీలు :
కొత్తగూడ | గార్ల / కురవి | దంతాలపల్లి | పెద్దవంగర
గంగారం | బయ్యారం | చిన్నగూడూరు | నెల్లికుదురు
కేసముద్రం | మరిపెడ | నర్సింహులపేట | ఇనుగుర్తి

TELTEL/2022/83842
PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక
గురువారం 19, మార్చి 2026 | వరంగల్ | సంపుటి :04 | సంచిక :184 | పేజీలు :4 | వెల. 3/-

## అసైన్డ్ భూములు
# అన్యాక్రాంతం
### ఆక్రమణల వెనుక రాజకీయ తిమింగళాలు?




2

- నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల తీరు
- అక్రమ కట్టడాలు వెలుస్తున్నా పట్టించుకోని వైనం..
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం.
- అసైన్డ్ ల్యాండ్ లో అక్రమ నిర్మాణాలు
- మామూళ్ల మత్తులో రెవెన్యూ విభాగం?
- కబ్జాకోరులకు కామధేనువుగా ప్రభుత్వ భూమి
- మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే వెంచర్లు
- ఫైర్ స్టేషన్ స్థలం కూడా మాయం..
- కలెక్టర్ స్పందించాలని ప్రజాసంఘాల డిమాండ్.

రక్షించాల్సిన వారే భక్షకులుగా మారితే.. కంచే చేను మేస్తే.. ఇక సామాన్యుడికి దిక్కెవరు? మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ భూముల పరిరక్షణ గాలికి వదిలేశారు. అధికారుల కళ్ళ ముందే అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నా, కబ్జాదారులు పక్కా భవనాలు లేపుతున్నా అధికార యంత్రాంగం 'మొద్దునిద్ర' నటిస్తోంది. నిరుపేదలకు గుంట జాగ ఇచ్చేందుకు సవాలక్ష నిబంధనలు చూపే సర్కారు.. కబ్జాకోరులు వందలాది ఇండ్లు కడుతున్నా 'నిమ్మకు నీరెత్తినట్లు' వ్యవహరించడం వెనుక ఉన్న అసలు మర్మమేమిటి? రాజకీయ తిమింగళాల అండదండలతోనే ఈ భూదందా సాగుతోందా? అనే అనుమానాలు ఇప్పుడు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

— ప్రభాత గమనం, హైదరాబాద్




## నవ వసంతం.. పరాభవ నామ
# ఉగాది శుభాకాంక్షలు!

ప్రకృతి మగువ పచ్చని పట్టుచీర కట్టుకుని, కోయిలమ్మల కుహూ రాగాలతో నవ వసంతానికి స్వాగతం పలుకుతున్న వేళ.. మన ముంగిట కొలువుదీరింది 'పరాభవ' నామ సంవత్సర ఉగాది. చైత్ర మాసపు చిగురుటాకుల మెరుపులు, మామిడి తోరణాల కళకళలు, వంటింట్లో ఉడికే ఉగాది పచ్చడి ఘుమఘుమలు.. వెరసి ఈ పండుగ మన సంస్కృతికి అద్దం పడుతోంది.తీపి, పులుపు, చేదు, కారం, ఉప్పు, వగరు.. ఈ షడ్రుచుల సమ్మేళనం కేవలం రుచి మాత్రమే కాదు, జీవితంలోని కష్టసుఖాల కలబోతకు ప్రతీక. పాత చేదు జ్ఞాపకాలను విడిచి, కొత్త ఆశల చిగుళ్లతో, కోటి కాంతుల వెలుగులో ఈ ఏడాది మీ ఇంట సకల సంపదలు, ఆయురారోగ్యాలు నింపాలని మనసారా ఆకాంక్షిస్తూ..

**'ప్రభాత గమనం' పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు పరాభవ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు!**

# జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం

- త్వరలో డిజిటల్ మీడియా పాలసీ, అక్రిడిటేషన్లు
- రెండు నెలల్లో స్పష్టత
- ఇళ్ల స్థలాల పంపిణీకి కసరత్తు
- శాసన మండలిలో మంత్రి పొంగులేటి

— వివరాలు2వ పేజీలో..





## సీఎస్ పదవీ కాలం
# 3నెలలు పొడిగింపు

2

- డీవోపీటీ కీలక నిర్ణయం



2

## వరంగల్ కోర్టుకు
# బాంబు బెదిరింపులు

- న్యాయస్థానమంతటా సోదాలు
- ఫేక్ అని తేల్చిన పోలీసులు

గురువారం
19.03.2026
www.prabhatagamanam.com
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక




- నిమ్మకు నీరెత్తినట్లు అధికారుల తీరు
- అక్రమ కట్టడాలు వెలుస్తున్నా పట్టించుకోని వైనం..
- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం.
- అసైన్డ్ ల్యాండ్ లో అక్రమ నిర్మాణాలు
- ఆక్రమణల వెనుక రాజకీయ తిమింగళాల హస్తం?
- మామూళ్ల మత్తులో రెవెన్యూ విభాగం?
- కబ్జాకోరులకు కామధేనువుగా ప్రభుత్వ భూమి.
- మున్సిపాలిటీ అనుమతులు లేకుండానే వెంచర్లు
- ఫైర్ స్టేషన్ స్థలం కూడా మాయం..
- కలెక్టర్ స్పందించాలని ప్రజాసంఘాల డిమాండ్.

# అసైన్డ్ భూములు అన్యాక్రాంతం

హైదరాబాద్ మార్చి 18(ప్రభాత గమనం) : ఇక్కడ ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయి. పరిరక్షించాల్సిన అధికారులు మొద్దునిద్రలో ఉన్నారు.చర్యలు తీసుకోవాల్సిన ఆఫీసర్లు.. నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. వీరి పుణ్యమా అని ఏకంగా అసైన్డ్ ల్యాండ్‌లో వందలాది ఇండ్లు గతంలోనే వెలిసినవి. అధికారులు, అప్పటి స్థానిక ప్రజాప్రతినిధులు కుమ్మక్కు అయ్యే.. ఈ తతంగానికి తెరలేపారు అనటంలో సందేహం లేదు.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల మున్సిపాలిటీ కేంద్రంలో నయా అక్రమాలు మొదలయ్యాయా..? ప్రభుత్వ భూమిని ఏం చక్కా.. కబ్జా దారులు కాజేస్తున్నారా..? పేదలకు ఇవ్వాల్సిన ఇండ్లు ఇవ్వకుండా.. గుడిసె వేసుకోవడానికి కనీసం గుంట జాగ ఇవ్వకుండా... ప్రభుత్వాలు నిరుపేదలను మోసం చేస్తుంటే.. ఇటు.. కబ్జా కోరులు కూడా అంతకు తగ్గట్టుగా తగుదనమ్మా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. కేసముద్రం మండలంలోని సర్వే నెంబర్ 262, 252లలో అక్రమంగా గతంలో నిర్మాణాలు వెలిసాయి. అప్పుడున్న గ్రామ పంచాయతీ అనుమతి ఉన్నా లేకున్నా.. ఇంటినెంబర్లు సృష్టించి భవనాలు లేపుతున్నారు. ఫ్లైఓవర్ నుంచి మొదలు పెడితే.. అసైన్డ్ ల్యాండ్‌ని కబ్జా చేసి.. పక్కా భవనాలు నిర్మిస్తున్నారు.ఇప్పుడు మున్సిపాలిటీ అనుమతి లేకుండా వెంచర్లు తీయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఈ మధ్యలో ఏకంగా అసైన్డ్ భూములలో నిర్మాణాలు పూర్తి అయిన వారు.. కమర్షియల్ బిజినెస్‌లకు వినియోగిస్తున్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అసైన్డ్ భూమి అయినప్పటికీ.. అసైన్డ్ ల్యాండ్‌లో నిర్మాణాలు చేపట్టేందుకు ఎలాంటి అనుమతులు అధికారులు ఇవ్వకూడదు. కానీ.. ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారా అనే అనుమానాలు వస్తున్నాయి. రోజుకో నిర్మాణం అన్న చందంగా వెలుస్తున్నాయా.. అధికారులు మాత్రం కల్లులేని కబోదుల్లా వ్యవహరిస్తున్నారా అని విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి. తీవ్ర నిర్లక్ష్యం, నిర్లప్తత కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. స్థానికంగా ఉన్న అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారు మొర్రో.. అని చెప్పినా.. అటు ఉన్నతాధికారులు సైతం కేసముద్రం అసైన్డ్ ల్యాండ్స్‌పై దృష్టి సారించడం లేదు.

## పట్టించుకోని అధికార యంత్రాంగం

అసైన్డ్ ల్యాండ్ అక్రమాలపై.. ఇప్పటికీ పలు దఫాలుగా పలు పత్రికలలో కథనాలు వెలువరించినా.. అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల అసైన్డ్ భూమిలో ఓ మిల్లు నిర్మించారని వార్తలు వచ్చాయి.అలాగే ఫైర్ స్టేషన్ ల్యాండ్ కబ్జా అని వార్తలు వస్తున్నాయి.ఇలాంటి ఘటనలు చూస్తుంటే నిజంగానే.. స్థానిక అధికారులు మామూళ్లకు పాల్పడ్డారా.. అందుకే చర్యలు తీసుకోవడం లేదా అనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అటు దృష్టిసారించాల్సిన ఉన్నతాధికారులు ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారంటే.. వీరి వెనుక ఓ పెద్ద రాజకీయ తిమింగళం ఉన్నట్టుగా తెలుస్తోంది. అందుకే.. అసైన్డ్ ల్యాండ్ కబ్జాపై మొద్దు నిద్ర వ్యవహారం కొనసాగిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఆ రాజకీయ శక్తినే అజ్ఞాతంగా ఉండటంతోనే.. అధికారులు ముందుకు కదలడం లేదని ప్రజాసంఘాల నాయకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం దృష్టిసారిస్తుందా.. లేక ప్రజాసంఘాల అనుమానాలు నిజం చేస్తారా వేచి చాడాలి.

# జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం

- త్వరలో డిజిటల్ మీడియా పాలసీ, అక్రిడిటేషన్లు
- రెండు నెలల్లో స్పష్టత
- ఇళ్ల స్థలాల పంపిణీకి కసరత్తు
- శాసన మండలిలో మంత్రి పొంగులేటి



ప్రభాత గమనం, హైదరాబాద్ : రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. వచ్చే రెండు మూడు నెలల్లోనే నూతన 'డిజిటల్ మీడియా పాలసీ' తీసుకురానున్నట్లు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా జర్నలిస్టుల అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాల అంశాలపై సభ్యుల ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టుల మధ్య ఎలాంటి వివక్ష ఉండదన్నారు. అక్రిడిటేషన్ల కోసం ఇప్పటికే కమిటీ ఏర్పాటు చేసినట్లు, గతంలో జారీ చేసిన జీఓ-252ను జర్నలిస్టు సంఘాల సూచనల మేరకు సవరించామని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని, న్యాయపరమైన సమస్యలు లేకుండా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ మీడియా రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపొందిస్తున్నామని, ఇప్పటికే ముసాయిదా సిద్ధమైందని మంత్రి పేర్కొన్నారు. రెండు నెలల్లో తుది రూపం ఇచ్చి అమలు చేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల ఉద్యోగ భద్రత విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పునరుద్ఘాటించారు.

# కోర్టుకు బాంబు బెదిరింపులు

- న్యాయస్థానమంతటా సోదాలు
- ఫేక్ అని తేల్చిన పోలీసులు

ప్రభాత గమనం, వరంగల్ : వరంగల్ జిల్లా కోర్టుకు బుధవారం మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. గుర్తుతెలియని వ్యక్తులు కోర్టు అధికారిక మెయిల్‌కు ఈ బెదిరింపు సందేశం పంపారు. దీంతో హనుమకొండ అదాలత్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు ఒక్కసారిగా బయటకు పరుగులు పెట్టారు. సమాచారం అందిన వెంటనే సుబేదారి పోలీసులు, బాంబ్ డిస్పోజల్ టీమ్, డాగ్ స్క్వాడ్ బృందాలు కోర్టుకు చేరుకున్నాయి. కోర్టులోని ప్రతి గదిని, రికార్డు రూములను, వాహనాల పార్కింగ్ ప్రాంతాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాకపోవడంతో మెయిల్ ఫేక్ అని తేల్చారు. గడిచిన రెండు నెలల్లో ఇలాంటి బెదిరింపులు రావడం ఇది మూడోసారి కావడం గమనార్హం. ఫేక్ మెయిల్ పంపిన నిందితుడిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు.

# సీఎస్ పదవీ కాలం 3నెలలు పొడిగింపు

- డీవోపీటీ కీలక నిర్ణయం

ప్రభాతగమనం, హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణా రావు సర్వీసు పొడిగింపుపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఆయన పదవీ కాలాన్ని మరో మూడు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ శాఖ (డీవోపీటీ) బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ఉత్తర్వులు అందాయి. తాజా పొడిగింపుతో రామకృష్ణా రావు జూన్ నెలాఖరు వరకు తెలంగాణ సీఎస్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. వాస్తవానికి రామకృష్ణారావు గతేడాది ఆగస్టు 31నే పదవీ విరమణ చేయాల్సి ఉంది. అయితే, అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం కోరిన మేరకు కేంద్రం ఆయన సర్వీసును 7 నెలల పాటు పొడిగించింది. తాజాగా మార్చి 31తో ఆ గడువు ముగుస్తుండటంతో, ప్రభుత్వం మరోసారి పొడిగింపు కోసం కేంద్రానికి లేఖ రాసింది. సానుకూలంగా స్పందించిన డీవోపీటీ, మరో మూడు నెలల పాటు ఆయనను అదే పదవిలో కొనసాగించేందుకు అనుమతించింది.

# పక్కాగా మెనూ పాటించాలి

- గిరిజన ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ
- కొత్తగూడ ఏహెచ్ఎస్ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన హెచ్ఎం, వార్డెన్లకు షోకాజ్ నోటీస్
- అన్ని సంక్షేమ వసతి గృహాలు, విద్యాసంస్థలలో ఫిర్యాదుల బాక్సు ఏర్పాటు చేయాలి




కేసముద్రం మార్చి 18(ప్రభాత గమనం): బుధవారం జిల్లా కలెక్టర్ కొత్తగూడ మండలం పోగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈఎంఆర్ఎస్ లోనీ తరగతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, స్టాక్ రూమ్, పరిసరాలను పరిశీలించారు. పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలని, పిల్లల యొక్క మానసిక, ఆరోగ్య స్థితిగతులు గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, భోజనం సిద్ధం చేసే సిబ్బందికి తరచుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ తగిన జాగ్రత్తలు పాటించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు.
కొత్తగూడ మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలికలు) లో ప్రతి తరగతి గది, వసతి గృహంలోని రూములను, వంట సిద్ధం చేసే ప్రదేశం, డైనింగ్ హాల్, టాయిలెట్స్, డార్మెటరీలను తనిఖీ చేసి స్వయంగా విద్యార్థులతో మాట్లాడారు.పిల్లలకు పక్కాగా డైట్ మెనూ ప్రకారం బ్రేక్ ఫాస్ట్, భోజనం, డిన్నర్, స్నాక్స్ అందించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలను వాడాలని, పిల్లలకు హెల్త్ ఎడ్యుకేషన్ లపై ప్రత్యేక దృష్టి పెట్టే విధంగా అవగాహన కల్పించాలని, ప్రతి విద్యా సంస్థలు, వసతి గృహాలలో పిల్లల ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేయాలని సూచించారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మెనూ బోర్డును ఏర్పాటు చేయాలని, స్టాక్ రిజిస్టర్, అప్డేట్ చేసుకోవాలని, వంట నిమిత్తం ఎల్పిజి సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వసతి గృహం నిర్వహణ లో అలసత్వం వహించిన ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, వార్డెన్ అనూష, లకు శోకాజు నోటీస్ జారీ చేయాల్సిందిగా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలలో పిల్లలకు అందించే విద్యా, బోధనలు ఆహార పదార్థాల పంపిణీలను నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ గోవిందరావు, తహసిల్దార్ రాజు, ఎంపీడీవో మునవర్ బేగ్ ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు



మహబూబాబాద్ మార్చి 18(ప్రభాత గమనం): మహబూబాబాద్ జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీని ఐదుగురు సభ్యులతో ఏర్పాటు చేయబోతున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె.శ్రీనివాస్ బుధవారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఉన్నత చదువులు చదివిన వారికి ప్రాధాన్యత ఉంటుందని, కుల ధృవీకరణ పత్రం సమర్పించాలని,ఎలాంటి పోలీస్ కేసులు ఉండరాదన్నారు.ఇతర కమ్యూనిటీలకు సంబందించి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలతో సంబంధం ఉన్న ఎస్సీ ఎస్టీ లు కాకుండా,ముగ్గురు సభ్యులకు మించకుండా ఈ కమిటీకి ఎంపిక చేయవలసి ఉంటుందన్నారు.దీనికి సంబంధించిన అర్హతలు ఉన్నత చదువులు చదివిన వారికి పాదన్యత ఉంటుందని,ప్రభుత్వేతర సంస్థల ఎన్జీవో తో సంబంధం కలిగి ఉండి, గతంలో ఎన్జీవోల ద్వారా నిర్వహించిన సేవా కార్యక్రమాలలో పాల్గొన్న వివరాలు సంబందిత పేపర్ క్లిప్పింగ్స్ అలాగే ప్రభుత్వం నుండి స్వీకరించిన అవార్డుల వివరాలు సమర్పించాలన్నారు.కావున ఆసక్తి అర్హత కలిగిన అభ్యర్థులు తగిన ధృవీకరణ పత్రాలతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం ఐడివోసి ఎస్-17 మహబూబాబాద్ నందు 25-03-2026 సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అట్టి ధరఖాస్తులను జిల్లా స్థాయి కమిటి పరిశీలించి అర్హతల మేరకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గడువు తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోబడవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



## ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తా..

- డీఎల్పీఓ స్వరూప

కేసముద్రం మార్చి 18(ప్రభాత గమనం): కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం డీఎల్పీఓ స్వరూప విచారణ చేపట్టారు. ఉప్పరపల్లి పంచాయతీ నిధులపై కాంగ్రెస్ నాయకులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై డీఎల్పీఓ బుధవారం విచారణకు వచ్చారు. రెండు సంవత్సరాల ప్రత్యేక అధికారుల పాలనలో జరిగిన పనుల ఖర్చులపై కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నూతన పాలక వర్గం ఏర్పాటైన తర్వాత జరిగిన పనుల రికార్డులను పరిశీలించారు. గ్రామంలో జరిగిన మొత్తం పనులకు సంబందించిన రికార్డులను కార్యదర్శి రంజిత్ వద్ద నుండి స్వాధీనం చేసుకున్నారు. రికార్ధులను పునః పరిశీలించి నివేదికను పై అధికారులకు అందజేయనున్నట్లు డీఎల్పీఓ తెలిపారు. ఈ సందర్భంగా రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.




## లక్ష్మీపురం పంచాయతీ భవనానికి

# మోక్షం ఎప్పుడో?

- మూడేళ్లు గడిచినా 'స్లాబ్' దాటని వైనం..
- బీఆర్ఎస్ లో శంకుస్థాపన.. కాంగ్రెస్ లోనూ అదే 'శని'..
- పట్టించుకోని పాలకులు, అధికారులు

ఇనుగుర్తి మార్చి 18(ప్రభాత గమనం): గ్రామ స్వరాజ్యం రావాలి, పాలన ప్రజల చెంతకే చేరాలన్న లక్ష్యం లక్ష్మీపురం గ్రామంలో అటకెక్కింది. లక్షలాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనం నేడు అధికారుల ఉదాసీనతకు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యంగా నిలుస్తోంది. మూడేళ్ల క్రితం ప్రారంభమైన పనులు పునాదులు దాటి, స్లాబ్ వేయడంతోనే ఆగిపోయాయి. నేడు ఆ భవనం గ్రామానికి తలమానికం కాకపోగా, విష సర్పాలకు, జంతువులకు నిలయంగా మారి భీతి గొల్పుతోంది.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎంతో ఆర్భాటంగా ఈ భవనానికి శంకుస్థాపన చేశారు. తీరా పనులు మొదలు పెట్టిన కాంట్రాక్టర్ స్లాబ్ వరకు పూర్తి చేసి చేతులెత్తేశారు. అప్పటి నుండి నేటి వరకు ఒక్క ఇటుక కూడా పడలేదు. కింద పాములకు, జంతువులకు నిలయంగా మారి భవనం లోపలికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇనుప ఊచలు బయటకు వచ్చి తుప్పు పట్టిపోతున్నాయి. లక్షలు విలువైన ప్రజాధనం ఇలా నేలపాలవుతుంటే అడిగే నాథుడే లేరా? అని ప్రజలు మండిపడుతున్నారు.రాష్ట్రంలో పాలన మారింది, పాలకులు మారారు. కానీ లక్ష్మీపురం పంచాయతీ భవనం తలరాత మాత్రం మారలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్‌లో ఉన్న భవనాలపై దృష్టి సారించకపోవడం గమనార్హం. అధికారులు బిల్లుల సాకుతోనో, కాంట్రాక్టర్ల లాభాల కోసమో కాలయాపన చేస్తుంటే, శిథిలావస్థకు చేరుకుంటున్న ఈ నిర్మాణాన్ని చూసి గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులు నిర్లక్ష్యం వీడాలి

**కిరణ్ , మాజీ వార్డు మెంబర్**



అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు."ప్రజల కోసం కట్టిన భవనం శిథిలావస్థకు పాలవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? మూడేళ్లుగా ఈ భవనాన్ని అలాగే వదిలేయడం అధికారుల అసమర్థతకు నిదర్శనం.
కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదా? లేక పనులు చేయడం ఇష్టం లేదా? ప్రభుత్వం మారినా పరిస్థితిలో మార్పు లేదు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి ఈ భవనాన్ని పూర్తి చేయకపోతే గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపడుతాం."అని అన్నారు.ప్రజాధనం వృథా అవుతుంటే జిల్లా స్థాయి అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు?నిర్మాణ పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?ఈ భవనం ఎప్పటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తారు?ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందించి, లక్ష్మీపురం గ్రామ పంచాయతీ భవనాన్ని పూర్తి చేసి, గ్రామానికి కొత్త రూపు తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

గురువారం
19.03.2026
www.prabhatagamanam.com
PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

# గ్యాస్ ఏజెన్సీలు, గోదాంలలో తనిఖీలు

- రికార్డులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్



మహబూబాబాద్ మార్చి 18(ప్రభాత గమనం): బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే గేట్ ప్రాంతం హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ, మల్యాల లోని శ్రీధర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ లను ఆయన ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాములోని నిలువ ఉన్న గ్యాస్ వివరాల రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్స్, ఆన్లైన్ లో వచ్చిన వారి జాబితా వివరాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లాలో పకడ్బందీగా గ్యాస్ సరఫరా చేయాలని, డబుల్ సిలిండర్లు తీసుకున్న వారిని గుర్తించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సరఫరాను కొనసాగించాలని, విజిలెన్స్ కమిటీ సభ్యులు నిత్యం జిల్లా వ్యాప్తంగా ఏజెన్సీలలో పంపిణీ జరుగుతున్నటువంటి ప్రక్రియలు పరిశీలించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా సరఫరా చేస్తున్నటువంటి గ్యాస్ సిలిండర్ లను గుర్తించి కేసముద్రం మండలం ఉప్పరపల్లి లో డొమెస్టిక్ గ్యాస్, హెచ్పి, భారత్, ఇండియన్, తదితరులపై నాలుగు కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం డిమాండ్కు అనుగుణంగా జిల్లాలో గ్యాస్ నిల్వలు ఉన్నాయని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. అనవసరంగా ముందస్తు గ్యాస్ బుకింగ్ లు చేయరాదని, గవర్నమెంట్ సూచించిన ప్రకారం 25 రోజుల తర్వాతనే గృహ అవసరాల నిమిత్తం గ్యాస్ బుక్ చేసుకోవాలని తెలిపారు. గ్యాస్ కొరత ఉందని తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కోరారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రమేష్ నాయక్, స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

# స్వగ్రామానికి చేరిన శ్వేత పార్థివదేహం

- హోంమంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



వరంగల్ మార్చి 18(ప్రభాత గమనం): హన్మకొండ వికాస్ నగర్ నివాసి, ఎన్ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కే.లక్మారెడ్డి-వెంకటలక్మీ దంపతుల కుమార్తె శ్వేత ఇటీవల అమెరికాలో అకాల మరణం చెందారు.ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఆమె ఆ తర్వాత భర్త సురేష్ రెడ్డి,ఇద్దరు పిల్లలతో కలిసి కాలిఫోర్నియాలో నివసిస్తున్నారు. శ్వేత గుండెపోటుకు గురై ఈనెల 8వతేదీన అకాల మృత్యువునకు లోనయ్యారు. ఆమె పార్థివదేహాన్ని సొంతగడ్డకు రప్పించేందుకు గాను వారి సమీప బంధువు కృష్ణారెడ్డి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహాయాన్ని కోరారు.ఆ సమయాన పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీ రవిచంద్ర వెంటనే స్పందించి విషయాన్ని హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్లారు.మంత్రి అమెరికాలోని భారత రాయబారి కార్యాలయ అధికారులను ఆదేశించడంతో శ్వేత మృతదేహం హన్మకొండ ఏన్జీవో కాలనీ రోడ్డులో ఉన్న నివాసానికి చేరింది,ఆమె అంతిమ సంస్కారం పద్మాక్షిగుట్ట సమీపాన ఉన్న శ్మశాన వాటికలో బుధవారం మధ్యాహ్నం జరిగింది.

# పాఠశాలల్లో ముందస్తు ఉగాది వేడుకలు

## శ్రీ వివేకవర్ధినిలో ఘనంగా వేడుకలు





కేసముద్రం మార్చి 18(ప్రభాత గమనం): కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.విద్యార్థులు తెలుగు సాంప్రదాయ దుస్తుల్లో పాఠశాలకు హాజరవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాలురు పంచెకట్టులో, బాలికలు చీరలతో సంప్రదాయ శోభను చాటుతూ అందరినీ ఆకట్టుకున్నారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..ఉగాది పర్వదినం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉగాది పచ్చడిలో ఉండే ఆరు రుచులు తీపి, చేదు, పులుపు, కారం, ఉప్పు, వగరు మన జీవితంలోని సుఖదుఃఖాలను సూచిస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని సమానంగా స్వీకరించాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులందరికీ ఉగాది పచ్చడిని పంపిణీ చేసి పండుగ స్ఫూర్తిని పంచారు. ఉగాది సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## రంగాపురం పాఠశాలలో..

కేసముద్రం మార్చి 18(ప్రభాత గమనం): కొత్త సంవత్సర ప్రారంభ దివసమైన ఉగాది పండుగను పురస్కరించుకొని ముందస్తుగా రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉగాది వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ..తెలుగువారికి ఉగాది పండుగ రోజు నుండే కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందని షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని ఈ కొత్త సంవత్సరం విద్యార్థులందరూ చక్కగా చదువుకొని మంచి స్థాయిలో స్థిరపడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రవి, షాహిదా, రమేష్ ,సరిత, సంతోష్ ,కృష్ణమూర్తి, అంగన్వాడి టీచర్ జయమ్మ, సుమలత ,రజియా తదితరులు పాల్గొన్నారు.

# తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె..



కేసముద్రం మార్చి 18(ప్రభాత గమనం): కూతురే కొడుకై తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన బుధవారం నాడు ఇంటికన్నె గ్రామంలో చోటుచేసుకుంది. కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన సోమారపు సాయిలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. మృతుడికి కొడుకులు లేకపోవడంతో కూతురు రమ్య తలకొరివి పెట్టింది. మృతుడికి భార్య కూతురు ఉన్నారు. మృతుడు సోమారపు సాయిలు అంత్యక్రియలలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బిర్రు వెంకన్న పాల్గొన్నారు. మృతుడి పాడెను స్వయంగా మోశారు.బాధిత కుటుంబానికి ధైర్యం కల్పించి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.



# పెండింగ్ పనులను వేగవంతం చేయండి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో

మహబూబాబాద్ మార్చి 18(ప్రభాత గమనం): బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,తొర్రూరు, పెద్ద వంగర, మండలలో విస్తృతంగా పర్యటించారు. తొర్రూరు మండల కేంద్రం అమ్మాపురం రోడ్డు, గోపాలగిరి రోడ్డు లోని రెండు పడకల గదుల ను నిర్మాణం స్థితిగతులను స్వయంగా తనిఖీ చేశారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం, అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత ఇంటి నిర్మాణం కోసం అమలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లాలో ఇప్పటికీ నిర్మాణాలు పూర్తి చేసి వివిధ దశలలో పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని, కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులు అంతర్గత అభివృద్ధి, విద్యుత్ కలెక్షన్స్, త్రాగునీరు సౌకర్యం, డ్రైనేజీలు, తదితర పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. పెద్ద వంగర మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనఖీ చేయాలన్నారు. పిల్లలకు పక్కా కామన్ డైట్ మెనూ ప్రకారం కచ్చితంగా బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్, స్నాక్స్ అందించాలని, నాణ్యమైన ఆహార పదార్థాల ద్వారా రుచికరమైన ఆహారాన్ని పిల్లలకు డైట్ లో సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, మానసిక, ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ప్రత్యేక తరగతులు నూతన డిజిటల్, తరగతులు నిర్వహించాలని, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో గణేష్, తహసీల్దారులు శ్రీనివాస్, వినోద్, ఎంపీడీవో వేణుమాధవ్ ఉన్నారు.

Published and Owned by Pitta Sreekanth at .H NO 1-7-883/6/101 VIVEKANANDA COLONY HUNTER ROAD HANUMAKONDA, WARANGAL URBAN, TELANGANA, 506001 Editor. P. Ravichandra